

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 13 | జూన్ | 2025 | పేజీలు : 22


# మోగిన బడి గంట






**తొలి రోజు విద్యార్థుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు**

**మామిడి తోరణాలు, రంగు రంగుల బెలూన్లతో అలంకరణ**

**అంతంత మాత్రంగానే హాజరైన విద్యార్థులు**

**సందడిగా మారిన పాఠశాలలు**

**విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్ పంపిణీ చేసిన మంత్రి సీతక్క, ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు**

సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, జూన్ 12, మేజర్ న్యూస్: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున: ప్రారంభం అయ్యాయి. ఇన్ని రోజులు ఆట పాటలతో గడిపిన విద్యార్థులు గురువారం బండి గంట కొట్టగానే పాఠశాలలకు చేరుకున్నారు. కొంత మంది మారాం చేయగా తల్లిదండ్రులు వారిని బలవంతంగా తీసుకెళ్లడం కనిపించింది. సర్కార్, ప్రైవేట్ పాఠశాలలకు తోరణాలు కట్టి ముస్తాబు చేశారు. మంత్రి సీతక్క,

మిగతా 2లో..

## రామప్ప ను సందర్శించిన మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి దంపతులు



వెంకటాపూర్(రామప్ప) జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రం లోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయం ను గురువారం కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వైరీ కమిషన్ చైర్మన్, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి పి. సి ఘోష్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమా శంకర్ లు, అధికారులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపం లో అర్చకులు ఆశీర్వచనం, ప్రసాదాలు అందజేయగా ఆలయ ఈవో బిళ్ళ శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ఆళయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పురాతనమైన రామప్ప ఆలయం శిల్పకళా సంపద అద్భుతంగా ఉందని, యునెస్కో గుర్తింపు పొందిన ఆలయానికి చాలా మంది

మిగతా 2లో..



## వనదేవతలకు మంత్రి సీతక్క పూజలు

**పూజారుల అతిథి గృహ సముదాయ భవనం ప్రారంభం**

2 లో

## టైర్ పేలి అదుపుతప్పిన కారు

**పల్టీకొట్టి రోడ్డు పక్కన చెట్టుకు ఢీ**

**అక్కడికక్కడే ఇద్దరి మృతి...ఇద్దరికి సీరియస్**



4 లో

## కొత్తకొండ ఆలయంలో అమావాస్య చండీ హోమం



2 లో

## హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసి కమిషనర్ బదిలీ

**నూతన కలెక్టర్ గా స్నేహ శబరిష్**

**బల్దియా కమిషనర్ గా చాహత్ బాజ్ పేయ్**





2 లో



రామప్ప ను సందర్శించిన మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి దంపతులు




మొదటి పేజీ తరువాయి..

పర్యాటకులు వస్తున్నారని, ఆలయం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం రామప్ప సరస్సు ను సందర్శించారు. వారి వెంట ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈలు జగదీష్, నారాయణ, డీఈ రవిందర్ రెడ్డి, ఏఈ జయంతి, తహసిల్దార్ గిరి బాబు, ఆర్ ఐ విజేందర్, సిఐ సురేష్, వెంకటాపూర్ ఎస్సై సతీష్, కోర్టు, రెవెన్యూ, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసి కమిషనర్ బదిలీ

### నూతన కలెక్టర్ గా స్నేహా శబరిష్

### బల్దియా కమిషనర్ గా చాహత్ బాజ్ పేయ్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 12, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో జీహెచ్ఎంసి అడిషనల్ కలెక్టర్ స్నేహ శబరిష్ ను నియమించింది. అలాగే గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే కరీంనగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ చహత్ బాజ్ పేయ్ ని నియమించారు.

## కొత్తకొండ ఆలయంలో అమావాస్య చండీ హోమం

భీమదేవరపల్లి, జూన్ 12(మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రతినెల అమావాస్య రోజున వీరభద్రుడికి విశేష అభిషేకం నిర్వహించిన అనంతరం భద్రకాళి అమ్మవారికి చండీ హోమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చండీ దేవికి అంకితం చేయబడిన ఒక లోతైన వేద అగ్ని కర్మ అయిన అమావాస్య చండీ హోమాన్ని చేయడం, లోతైన ఆధ్యాత్మిక, భౌతిక ప్రయోజనాల శ్రేణిని తెస్తుందని,ఈ పవిత్రమైన వేడుక ధైర్యం, రక్షణ, దైవిక శక్తి యొక్క స్వరూపమైన చండీ దేవి యొక్క దైవిక కృపను ప్రేరేపిస్తుందని ఆలయ అర్చకులు మొగిలిపాలెం రాంబాబు తెలిపారు. ఈ హోమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు తొలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. హోమంలో పాల్గొని అమ్మవారి కృప ను పొందాలని ఆలయ అర్చకులు రాంబాబు తెలిపారు.

# మోగిన బడి గంట



మొదటి పేజీ తరువాయి..

ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ల కు, ప్రజాప్రతినిధుల కు, అధికారులకు గేటు వద్ద పూలు అందించి స్వాగతం పలికారు. తొలి రోజు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా కనిపించింది. మొదటి రోజు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలు అందించినట్లు అధికారులు తెలిపారు.

### యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క, ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్లు

నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, పాఠశాల యూనిఫామ్‌లను మంత్రి సీతక్క, ఎంపి డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్లు పి. ప్రావిణ్య , డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ బాషా షేక్ లు పంపిణీ చేశారు. మంత్రి సీతక్క ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పంపిణీ చేశారు. అదేవిధంగా న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పున: ప్రారంభ కార్యక్రమానికి ఎండి డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్ పి. ప్రావిణ్యలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు,, యూనిఫామ్ లను అందచేశారు. ఖిలా వరంగల్ మండలం గుంటూరు పల్లి ఎంపిపి పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై విద్యార్థులకు, యూనిఫామ్స్ , బుక్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పున: ప్రారంభం కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. నూతన విద్యా సం వత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా




మంత్రి సీతక్క,ఎంపి డాక్టర్ కడియం కావ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపే తానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థుల చేతికి యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందచేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ దీటుగా ప్రభుత్వ స్కూళ్ల ను తీర్చిదిద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యత తో కూడిన విద్యను అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పున: ప్రారంభం రోజే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నోట్ బుక్స్, వర్క్ బుక్క్ , పుస్తకాలు , యూనిఫాం ఉచితంగా అందచేసేందుకు ఏర్పట్లు చేయగా ముఖ్య అతిథులుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్, వర్క్ బుక్క్, పుస్తకాలు, యూనిఫాం ఉచితంగా అందచేశారు.

# వనదేవతలకు మంత్రి సీతక్క పూజలు



తాడ్వాయి జూన్ 12మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి మండలంలోని మేడారంలో ఒక కోటి 98 లక్షల తో నిర్మించిన సమ్మక్క సారలమ్మ జాతర, మేడారంపూజారుల అతిథి గృహ సముదాయ భవనం ను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు.ముందుగా మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సంప్రదాయం ప్రకారం పూజారులు దేవాదాయ శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, సీరే,సారే,పూలు, పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. అనంతరం పూజారులు దేవాదాయశాఖ అధికారులు శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, సీనియర్ పార్టీ నాయకులు జాలకు అనంతరెడ్డి,ఎస్టీ సెల్ నాయకులు పీరీల వెంకన్న,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చేర్ప రవీందర్, ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు,ఈ ఓ యం. వీరస్వామి, ఓ ఎస్ డి రవీందర్, సిఐ రవీందర్, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి,పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు,పరిశీలకులు ఎన్ కవిత, పూజార్లు మునీందర్, అరుణ్ కుమార్, మహేశ్,నితిన్,కిష్టయ్య,కాకా వెంకటేశ్వర్లు,కాకా కిరణ్,కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపరిండెంట్, దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్షార్హులవుతారు

### ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు

వరంగల్ లీగల్ జూన్ 12: మేజర్ న్యూస్ (సూర్య) :బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారు శిక్షార్హులవుతారని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ సంస్థ చైర్మన్ కె పట్టాభిరామారావు అన్నారు .ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని,ఎవరైనా పనిలో పెట్టుకుంటే శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు. బాల కార్మికులు అంటే 14 ఏళ్ల లోపు బాల బాలికలన్నారు.బాల బాలికలను పనిలో పెట్టుకోకూడదని అతిక్రమిస్తే చట్ట ప్రకారం శిక్షిస్తారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలన్నారు. బాల కార్మికులుఎవరైనా కనబడితే దగ్గరలోని సామజిక, సహాయ సంస్థలకు సమాచారం అందించాలని లేదా జిల్లా న్యాయసేవాధికార సంస్థకి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి రాము, ప్రభుత్వ న్యాయవాది కే నరసింహారావు,సహాయకార్మిక కమిషనర్ నారాయణస్వామి, డి డబ్ల్యు ఓ జే జయంతి, కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ కే అనిత రెడ్డి, ఎన్జీవో సిస్టర్ సహాయ, ఎస్త్స్ర ఫిలిప్ రాజ్, డిస్ట్రిక్ట్ చైల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె ప్రవీణ్ కుమార్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు

### తొర్రూరు మండలంలో జాన్సమ్మ పల్లె బాట కార్యక్రమం



తొర్రూరుజూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని గుడిబండ తండా పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి జీవన పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గురువారంఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పల్లెబాట కార్యక్రమంలో గ్రామస్తుల సమస్యలను నేరుగా విని, వాటికి పరిష్కార మార్గం చూపెట్టడం జరుగుతుందన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే నీటి సమస్యలు, రోడ్ల , విద్యుత్ సరఫరా లోపాలు వంటి సమస్యలు ఇప్పటికీ చాలాచోట్ల ఉన్నాయన్న విషయం పర్యటనల ద్వారా స్పష్టమైందన్నారు. ఈ సమస్యలను తక్షణమే పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం చేస్తామన్నారు.పటేల్ గూడెం గ్రామాన్ని ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఆదర్శ గ్రామంగా, తీర్చిదిద్దుతామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని మా బాధ్యతగా తీసుకుని పల్లెల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు తాగునీటి సమస్య, రోడ్డు రహదారి పరిస్థితులు, పింఛన్లు, హౌసింగ్ తదితర అంశాలను గ్రామీణ ప్రజలు ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే సమస్యల వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లి చర్చించి, చర్యలు తీసుకుంటామని ఝాన్సీ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళ నాయకులు, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రీ ప్రైమరీ తరగతి గదిని ప్రారంభించిన కార్పొరేటర్**

**ప్రాథమిక పాఠశాలలో ఇక నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ..**

**41వ డివిజన్ కార్పొరేటర్ -పోశాల పద్మ స్వామి గౌడ్**

**ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు - ప్రకాష్ గౌడ్**

**విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను**

**అందచేసిన మిల్స్ కాలనీ సీఐ బి.రమేష్**





వరంగల్ జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) ప్రవేట్ పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ,యూకేజీలో చిన్నారులను చేర్పించాలని కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి అన్నారు.గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శంభునిపేటలో పాఠశాలపున ప్రారంభంను పురస్కరించుకొని ప్రీ ప్రైమరీ తరగతికి అనుమతి ఇచ్చినందున స్థానిక కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్,హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శారదాబాయి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ కలిసి ప్రీ ప్రైమరీ నూతన తరగతి గదిని ప్రారంభించారు.అలాగే స్థానిక మిల్స్ కాలనీ సీఐ బి.రమేష్ విద్యార్థులందరికీ నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మాదిరిలోనే ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రిప్రైమరీ స్కూల్లో చేర్పించాలని కోరారు.అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈవిద్యా సంవత్సరం పాఠశాలలో 100 అడ్మిషన్లు లక్ష్యంగా తీసుకొని పనిచేస్తున్నామని, ఖిలా వరంగల్ మండలంలోని అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. దీనికి పాఠశాల తల్లిదండ్రులు స్థానిక పెద్దలు పౌర సమాజం పాఠశాలకు తగిన సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు నవీన్ వివేక్ వెంకటేశ్వర్లు ,సిద్దేశ్వర్ శంకర్రావు మమత ప్రియాంక సరిత, పవిత్రలు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మమాట- అంగన్వాడీ బాట కార్యక్రమం

స్టేషన్ ఘనపూర్,జూన్12,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు బీ.రజిత,ఎస్.విజయ, డి.ఉపేంద్ర,సీహెచ్ మంజుల,పి.రేణుక,వి.పార్వతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంర్బంగా స్థానిక గ్రామ పంచాయతి కార్యలం వద్ద నుంచి మొదలుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అంగన్వాడీ సేవల గురించి గ్రామస్తులకు, తల్లులకు, బాలింతలకు వివరించారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు పై బడిన పిల్లను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని చెప్పడం జరిగింది.అనంతరం స్పెషన్ ఆఫీసర్,ఎంపీవో నర్సింగరావు, కారోబార్ కోడేపాక శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు చేతుల మీదుగా పిల్లలకు





అక్షారాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలోపిల్లలు,గర్భిణీలు, బాలింతలు, గ్రామ పెద్దలు,మహిళ సంఘ సభ్యులు,ఆశాలు,పిల్లల తల్లులు పాల్గోన్నారు. అదేవిధంగా చాగల్లు గ్రామంలో సూపర్వైజర్ సంధ్యారాణి,అంగన్వాడీ టీచర్లు పి.అరుణ,ఎన్. తిరుమల,జి.మరియమ్మ,ఎస్. రమాదేవి,కె. జయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రంలో బాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పిల్లలకు అక్షారాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయాలు,ఏఎన్ ఎం లు,ఆశా వర్కర్లు,వివోఏలు, కమిటీ సభ్యులు, పిల్లలతల్లులు, బాలింతలు గర్భిణీలు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి జూన్ 12మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పోలబోయిన లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ పోలబోయిన కృష్ణ తండ్రి పోలబోయిన నరసయ్య అనారోగ్యంతో పరమందిచారు.గురువారం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య,టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాలి కన్నయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రారపు లాలయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ, ఎల్లబోయిన నగేష్, మహిళా మండల అధ్యక్షురాలు సామ నాగమ్మ,సాయిరి లక్ష్మీనరసయ్య, రామిండ్ల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం

### బడిబాట కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి సీతక్క

ఏటూరునాగారం జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న 'అమ్మ మాట - అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని బుధవారం ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆకుల వారి ఘనపూర్ సెక్టార్ కి సంబంధించి ఐ సిడిఎస్ ఏటూరునాగారం ప్రాజెక్టు సి డిపి ఓ ఈ పి ప్రేమలత అధ్యక్షతన గిరిజన భవన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) గారు ముఖ్య అతిథిగా హాజరై అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన సీడీపీఓ ఈ పి ప్రేమలత మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏటూరునాగారం ప్రాజెక్టు పరిధిలో ప్రీస్కూల్ పిల్లల నమోదు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ది దారు సేవలు అందిస్తున్న విధానం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గత సంవత్సరం నుండి సాధించిన లక్ష్యాలను గూర్చి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి



విచ్చేసిన మంత్రివర్యులు శ్రీమతి ధనసరి (సీతక్క) గారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఐటిడిఎ పిఓ చిత్రా మిశ్రా మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం వినూత్న రీతిలో అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటు తీర్చిదిద్దిందని, కావున అంగన్వాడీ టీచర్లు క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అడ్మిషన్లు పెంచేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ గారు మాట్లాడుతూ ఒక ప్రాంతం అభివృద్ధి అనేది అక్కడ ఎన్ని వనరులు ఉన్నాయనే దానిపై కాకుండా, ఎంతమంది చదువుకున్నారనే దానిపై ఆధారపడి ఉంటుందని, కావున పాఠశాలలో చెరబో ప్రతీ పిల్లవాడి అడుగు అంగన్వాడీ వైపే వేసే కృషి చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం లో 3 సం.లు నిండిన ప్రతీ బిడ్డ ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యం తో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఈ రోజు ఈ 'అమ్మ మాట - అంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. నేటి సమాజంలో చదువుల పేరు మీద పిల్లలపై ఎన్నో విధాలుగా ఒత్తిడి పెరుగుతుందని, దాని కారణంగా వారు ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు దూరంగా పిల్లకు ఆహ్లాదకరం గా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ నాణ్యం విద్యను అందించడం కోసం అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పేలా అంగన్వాడీ టీచర్లకు ఇదివరకే ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందని, కావున అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీ స్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం మరియు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణా రాష్ట్రం లో మొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ ని ఈ రోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తద్వారా పిల్లలు శారీరకంగా మరియు మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా మరియు బాధ్యతాయుతంగా ఎదుగుతారని ఆశా భావం వ్యక్తం చేశారు.అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి




ఉందని, అందులో భాగంగానే అంగన్వాడీ టీచర్లు ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని పెంచడం జరిగిందని అన్నారు. నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు కావున లబ్ధిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇచ్చి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తల్లితండ్రులు కూడా డబ్బులు వృథా చేసుకోకుండా 52 రకాల ఆటవస్తువులతో ఆహ్లాదకర వాతావరణం లో తమ పిల్లల పూర్వప్రాథమిక విద్యను చదివించాలని కోరారు. అనంతరం కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య) లో చేరిన చిన్నారులకు ఐటీడీఏ పీవో జిల్లా అడిషనల్ కలెక్టర్లు మరియు ఇతర అధికార యంత్రాంగం తో కలిసి 25 మంది 2 సం.లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, ఎంపిడిఓ, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ సిబ్బంది, అలాగే ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రీ స్కూల్ లో చేరిన పిల్లల తల్లితండ్రులు, గ్రామస్థులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టైర్ పేలి అదుపుతప్పిన కారు

### పల్టీకొట్టి రోడ్డు పక్కన చెట్టుకు ఢీ

### అక్కడికక్కడే ఇద్దరి మృతి...ఇద్దరికి సిరియస్



గీసుగొండ జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య): టైర్ పేలడంతో అదుపు తప్పిన కారు పల్టీ కొడుతూ రోడ్డు పక్కకు దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టింది.ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.స్థానికులు,పోలీసులు సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. వసంతపురం గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు టిఎస్ 03 ఎఫ్ ఎఫ్ 3486 నంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారులో సంగెం మండలం కోట వెంకటాపూర్ గ్రామం నుండి వసంతపురం గ్రామం వైపు వెళ్తున్నారు.అకస్మాత్తుగా సాయంత్రం 4.10 గంటల ప్రాంతంలో వసంతపూర్ గ్రామం శివార్లకు చేరుకునే సరికి కారు వెనుకవైపు ఉన్న ఎడమవైపు టైర్ పేలి కారు చెట్టుకు ఢీకొట్టింది.కారు డ్రైవర్ తో పాటు డ్రైవర్ పక్కన ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.వెనుక కూర్చున్న వ్యక్తులు సోయబుద్దీన్,షేక్ మహమ్మద్ అక్కడికక్కడే మరణించారు.గాయపడిన ఇద్దరు వ్యక్తులు ఎండి సమీర్,ఎండి ఇస్మాయిల్ ను వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత త్వరగా బిల్లులు కూడా అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం జనగామ మండలం ఎర్ర కుంట తండా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్మాణాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మాలోత్ అనిత భర్త వెంకటేశ్వర్లు ల తో కలెక్టర్ మాట్లాడారు. మాలోత్ అనిత ఇల్లు లెంటల్ స్థాయికి రావడంతో కలెక్టర్ అనిత భర్త వెంకటేశ్వర్లు అభినందిస్తూ స్లాబ్ ను కూడా త్వరగా వేయాలన్నారు. ఇంటి నిర్మాణంపై మాలోతు అనిత, భర్త వెంకటేశ్వర్లు లను అడిగి తెలుసు కున్నారు. స్వయంగా దగ్గరుండి కట్టుకుంటే ఆర్థిక భారం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం జూన్ 12 మేజర్ న్యూ స్ సూర్య: మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళల పేరునే అన్ని పథకాలను మంజూరు చేస్తున్నదని, నేడు ఇందిరమ్మ ఇళ్ళను సైతం మహిళల పేరునే మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం ఐ టి డి ఏ గిరిజన భవనంలో ఏటూరు నాగారం, ఎస్ ఎస్ తాడ్వాయి,



కన్నాయి గూడెం, మంగపేట మండలాల్లోని నిరుపేదలకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా,



ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిఇందిరమ్మ గృహాల నిర్మాణ కోసం మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడమే కాకుండా సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్ల మంజూరు కి అనుమతిచ్చారని,



మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆశించారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం సంవత్సరానికి వెయ్యి ఇండ్లను కూడా మంజూరు చేయలేదని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, రుణాలు పొందుతున్న మహిళలు పలు వ్యాపారాలలో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ముందుండాలి

## ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు

### కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో 12 రోజులపాటు నిర్వహించిన ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తమ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఆపదమిత్ర వాలంటీర్లు ఏవైనా అనుకోని విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రకృతి విపత్తులే కాదు రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం చేయడంలోనూ వాలంటీర్లు ముందుండాలని తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లు సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో కాపాడటం, సహాయం చేయడం గురించి శిక్షణలో నేర్చుకున్న అంశాలను పదిమందికి నేర్పించాలని పేర్కొన్నారు. ప్రజల్లో పాము కాటు, కుక్క కాటు గురించి కూడా చుట్టుపక్కల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత మండల పరిధిలో ఉన్న ఆపద మిత్ర వాలంటీర్ల వివరాలను స్థానిక అధికారులకు అందజేస్తామన్నారు. వాలంటీర్లు బాధ్యతతో సేవలందించాలన్నారు. ఆపద మిత్ర వాలంటీరుగా శిక్షణ పొందిన బాలికలు, మహిళలకు ఈత నేర్చుకోవడానికి స్విమ్మింగ్




పూల్ లో శిక్షణ ఇప్పించ నున్నట్లు పేర్కొన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లకు ప్రమాద బీమా చేయిస్తామన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి మంచి చేశారనే పేరును తెచ్చుకోవాలన్నారు. 12 రోజులపాటు హనుమకొండ, పరకాల డివిజన్లలో విజయవంతంగా నిర్వహించి నందుకు అగ్నిమాపక, నెహ్రూ యువ కేంద్ర, ఇతర అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో 126 మంది, పరకాలలో 131 మంది వాలంటీర్లకు 12 రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాలంటీర్ల కు విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, మెడికల్ పరంగా ఏ విధంగా సేవలందించాలనే అంశాలపై శిక్షణ లో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. 12 రోజులపాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు ఎలా స్పందించాలి, వాలంటీర్లు ఏ విధంగా సేవలు అందించాలనే విషయాలను తెలుసుకున్నట్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆపద మిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు, ఐడి కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ జయశ్రీ, సైకాలజిస్ట్ శ్రీనివాస్, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






# లబ్ధిదారుల వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

## పథకం అమలులో మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మవద్దు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, మండల పంచాయతీ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకం ద్వారా పేద ప్రజలకు స్వంత ఇంటి నిర్మాణాలు చెప్పడం జరిగిందనీ, జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక కార్యచరణ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేసి ఇందిరమ్మ కమిటీ ద్వారా గుర్తించి ఆమోదం తెలిపి పనుల ప్రతిపాదనల ప్రకారం నిధులు మంజూరు చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీ,పట్టణ ప్రాంతాల్లో కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని,ఈ పథకం అమలు కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో స్థానిక వనరుల సేకరణ కోసం మైనింగ్, భూగర్భజల శాఖలు సమన్వయంతో కలిసి సర్వే నిర్వహించడం జరిగిందని, తదనంతరం ప్రభుత్వ సూచనల ప్రకారం తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ ప్రాజెక్టు డైరక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, జిల్లాలోనీ అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, శాంతికుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, మండల పంచాయతీ విస్తరణ అధికారులు, ఏఈలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి**

**ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెదగాలి**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ఏటూరునాగారం జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభ కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను అందించడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాములను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో విద్యార్థి




తరహాలో కొనసాగుతూ నాణ్యమైన విద్యను అందించేందు కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెదిగిలినప్పుడే విద్యార్థినీ, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని,పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి సూచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: మామునూరు విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధితశాఖల అధికారులతో కలసి మామునూరు విమానాశ్రయంలో రోడ్ల నిర్మాణం చేసే ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పల్లి నుండి నేషనల్ హైవే వరకు, నక్కలపల్లి నుండి గాడిపల్లి – గాడిపల్లి బైపాస్ వరకు ఏర్పాటు చేయనున్న తదితర రోడ్ల స్థలాలను పరిశీలించి ప్రభుత్వానికి పంపడానికి ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి రమేష్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బడిగంట మోగింది.. అంగన్వాడీ పిలుస్తోంది

**బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీలే పునాదులు**

**అ అంటే అమ్మ నే కాదు అంగన్వాడీలు కూడా ఎమ్మెల్యే నాగరాజు**

**చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే**

వర్ధన్నపేట జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: అంగన్వాడి కేంద్రాలు చిన్నారి భవిష్యత్తుకు పునాదిగా నిలవాలన్న ఉద్దేశంతో, మెరుగైన సేవలు పిల్లలకు గర్భవతులకు అందించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణం లోని ప్రాజెక్ట్ – 1, ఫిరంగిగడ్డ అంగన్వాడీ స్కూల్ నందు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. తొలుత అంగన్వాడీ సూపర్వైజర్ లలిత పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే నాగరాజు ఘన స్వాగతం పలికారు.అనంతరం చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించి, ఆప్యాయంగా వారితో మాట్లాడారు. ప్రారంభదినం సందర్భంగా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనంలో ఎగ్ బిర్యానీ వడ్డించారు. అదేవిధంగా న్యూట్రి గార్డెన్ లో ఎమ్మెల్యే నాగరాజు, అధికారులు కూరగాయ విత్తనాలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నారులతో సమయం వెచ్చించిన వారి అవసరాలు, అభిరుచులు తెలుసుకొని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంగన్వాడీలో బాలామృతం, గుడ్లు కందిపప్పు పౌష్టికారంగా పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నా



రన్నారు. అంగన్వాడీలో చేరిన పిల్లలు మళ్లీ ప్రైవేట్ స్కూళ్లకి వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మంచి విద్యను అభ్యసించేలా చూడాలని అధికారులను తల్లిదండ్రులను ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఈ



కార్యక్రమంలో వరంగల్ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజమణి, మున్సిపల్ చైర్మన్ సుధీర్, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల ఐసీడీఎస్ సీడీపీవో దేహోర, సూపర్వైజర్ లలిత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

### ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్లు, నాణ్యమైన విద్య

### తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

### విద్యార్థుల నమోదు పైన ప్రత్యేక దృష్టి

### విద్యారంగంలో జిల్లా ముందంజ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### నోట్ బుక్స్ పంపిణీ చేసిన కలెక్టర్




జనగామ అర్బన్, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం లో జనగామ మండలం ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం కలెక్టర్ పునః ప్రారంభించారు అనంతరం పిల్లలతో, తల్లిదండ్రులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి విద్య ప్రాధాన్యత ను, పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారికి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, పౌష్టికాహారం, మెరుగైన విద్య ను అందిస్తుందన్నారు. జిల్లాలో 0 శాతం నమోదు ఉన్న 75 స్కూల్ లకు సంబందించి బడి బాట లో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను అవగాహన పరిచి చైతన్యం తీసుక వస్తు ఆయా పాఠశాలల పునః ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు ఈ పాఠశాలకి 28 మంది విద్యార్థులను వచ్చేలా కృషి చేసిన రేష్మ టీచర్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందన్నారు . చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని విద్యార్థులు బాగా చదివి మంచి స్థానంలో నిలబడాలన్నారు . ప్రభుత్వం ప్రతీ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్స్, పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందజేస్తుందని తెలిపారు. తమ పిల్లలు ప్రతిరోజు తప్పని సరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రి ప్రైమరి విద్య కి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలన్నారు.గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కి మూడవ స్థానం లభించిందని ఇలాగే మన జిల్లా విద్యా రంగం లో ముందంజలో ఉండాలన్నారు .అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ అందించారు కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు కూడా వారి వారి పరిధిలో గల పాఠశాల లను గురువారం సందర్శించారు కార్యక్రమం లో డి ఈ ఓ భోజయ్య, డి. డబ్ల్యూ. ఓ. ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు







## జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖిలా వరంగల్, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లాలోని ఖిలా వరంగల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగ న్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశా లలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విద్య కే ప్రాధాన్యత

### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### డీఈవో రవీందర్ రెడ్డి

తొర్రూరు జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ విద్యకే ప్రాధాన్యత కల్పిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని డీఈఓ రవీందర్ రెడ్డి అన్నారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి డీఈవో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో అనుభవమున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారని, బోధన లో నాణ్యతా ప్రమాణాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇస్తారని, మిగతా రుసుములు ఏమీ ఉండవన్నారు. మధ్యాహ్న భోజనం అందజేస్తారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేకమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, ఇతర నైపుణ్యాలు నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





# నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలి

## మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ఏటూరునాగారం జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ లతో కలిసి నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్ డిపో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారంలో బస్ డిపో, 50 లక్షలతో మంగపేట మండలంలో చిన్న నూతన బస్టాండ్ నిర్మాణం, నూతన కలెక్టరేట్ వచ్చే వారి సౌకర్యార్థం ములుగు గట్టమ్మ ప్రాంతంలో బస్సు స్టాండ్ మంజూరు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు త్వరలోనే బస్సులు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే ఒక ప్రాంతం మారుమూల ప్రాంతంగా ఉంటుందని , ఏ ప్రాంతాలకైతే ప్రధాన వ్యవస్థ మెరుగుగా ఉం టుందో ఆ ప్రాంతాలు త్వరగా అభివృద్ధి చెందుతాయని , ములుగు ప్రాంతం లో నేషనల్ హైవే అందుబాటులోకి రావడం అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ములుగు జిల్లా అతివేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రత్యేకంగా నేషనల్ హైవే కోసం 400 కోట్ల రూపాయలతో పసర సమీప నుంచి ఛత్తీస్ ఘడ్ బార్డర్ టేకులగూడెం వరకు మంజూరు అయి ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో నేషనల్ హైవే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రానికి సుమారు 30 - 40 కిలోమీటర్ల దూరంలో బస్సు డిపోలు ఉన్నాయని ఏటూరు నాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా ములుగుతో పాటు ఏటూరు నాగారం చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. మంజూరు అయిన బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం మేడారం జాతర వరకు సిద్ధం చేయాలని , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ఘనంగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల గుండెల్లో అధికారులు ప్రభుత్వం చేసిన మంచి పనులు చిరకాలం గుర్తు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, రీజినల్ మేనేజర్ వరంగల్ విజయ భాను, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భూభారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



తరిగొప్పుల, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం తరిగొప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పహానిలతో రెవెన్యూ సదస్సులకు హాజరై సమస్యల పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని తెలిపారు. అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పని సరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ మహిపాల్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రామారావు, సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఆంధ్రయ్య , రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు





## భూ నిర్వాసితులకు త్వరితగతిన పరిహారం చెల్లించండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూముల అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలుఅందజేసిన 863 మందికి రాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, తాసిల్దార్లు నాగేశ్వరరావు ,రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకు కాలనీలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం

### న్యాయ సేవా సంస్థ నిర్వహణ




వరంగల్ లీగల్: జూన్ 12: మేజర్ న్యూస్ (సూర్య): అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరంలోని బ్యాంక్ కాలనీ స్లమ్ ప్రాంతాల్లో డాన్ బాస్కో నవజీవన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వరంగల్ న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్ సూచనల మేరకు, సంస్థ ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్.సురేష్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని, పిల్లలతో కలిసి నిర్వహించిన ర్యాలీ నగర ప్రజల్లో చైతన్యం కలిగించిందని, ర్యాలీ సమయంలో బాల కార్మికత్వం కాదు, చదువే మా హక్కు ప్రతి పిల్లవాడి జీవితం వెలకట్టలేనిదనే నినాదాలు కార్మిక తల్లిదండ్రులకు హత్తుకునేలా ఉన్నాయన్నారు. బాలల హక్కులను వివరించి, అందులో విద్య ప్రధానమైనదిగా వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు తమ ప్రతిభను కళారూపాల్లో ప్రదర్శించి సందేశాత్మక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో బాల కార్మికుల సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, వారి హక్కుల కోసం సమర్థవంతంగా పోరాడే చైతన్యం కల్పించడం లక్ష్యంగా తీసుకున్నారు. ఈ సందర్భంగా బాల కార్మికత్వం నుండి బయటపడిన పిల్లల తల్లిదండ్రులను న్యాయ సేవ సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా బాలల సంక్షేమ కమిటీ సభ్యుడు అశులపెల్లి మధు, అంగన్వాడీ టీచర్లు, డాన్ బాస్కో నవజీవన్ డైరెక్టర్ ఫాదర్ కోషీ, సంస్థ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన జక్కి శ్రీకాంత్



వర్ధన్నపేట మే 12 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ రాష్ట్ర నూతన సాంఘీక, గిరిజన, సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిలను యువజన జాతీయ అవా ర్డు గ్రహిత జక్కి శ్రీకాంత్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వశపాక నర్సింహాలు హైదరాబాదులో మినిస్టర్స్ క్వార్టర్స్లో మర్యద పూర్వకంగా కలిసి వారి పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన మంత్రివర్యులు బహుజనులకు న్యాయం జరిగేందకు దిశగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతో సమాజిక న్యాయం సాధ్యమైందని మంత్రుల నియమకంతో బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు పడ్డాయన్నారు.

# ఆదర్శ పాఠశాలగా పేరు తేవాలి

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన

### జిల్లా మానిటరింగ్ అధికారి - ఉండ్రాతి సుజన్ తేజ

### గంగదేవి పల్లిలో బడిబాట కార్యక్రమం పై అవగాహన



గీసుగొండ జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ అన్నారు.గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా గంగదేవిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అభ్యుదయ గ్రామైక్య సంఘం వివోల సమావేశంలో గంగదేవి పల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా మానిటరింగ్ అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు.అందులో భాగంగానే ఎండాకాలంలో జిల్లాలోని 3000 మంది ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.అందరూ కలిసికట్టుగా కలిస్తేనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు.దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా పేరున్న గంగదేవిపల్లి పాఠశాల కూడా జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఆదర్శంగా ఉండే విధంగా తయారు చేయాల్సిన బాధ్యత గ్రామప్రజల పై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్ అందించడంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనము,రాగి జావా అందిస్తున్నట్లు తెలిపారు.వారంలో మూడు రోజులు కోడిగుడ్లు ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతిభ, సామాజికపరమైనటువంటి స్కాలర్షిప్స్ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రజాక్ ,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సి ఆర్ పి వెంకన్న,గ్రామ ఐక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు



చెన్నారావుపేట , జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య :ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నర్సంపేట డివిజన్ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొక్కల నరసింహారావు -మౌనిక కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరియు నర్సంపేట శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ దొంతి మాధవరెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆదేశాలతో పాపయ్య పేట గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్ మరియు నాయకులతో పాటు పాపయ్యపేట గ్రామ రెవెన్యూ కార్యదర్శి రాజులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు.గురువారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో జరిగినఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్ మాట్లాడుతూ బొక్కల నరసింహారావు పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘ నాయకుడిగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థులకు నాయకత్వం నిర్వహించి, పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో గత ఉద్యమ సమయంలో మూడు సంవత్సరాలుగా నిరవధికంగా కొనసాగిన రిలే నిరాహార దీక్షల్లో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు పాల్గొనడమే కాకుండా, విద్యార్థి లోకాన్ని సైతం భాగస్వాములను చేశాడన్నారు.గత కెసిఆర్ నాయకత్వం లోని 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్. ప్రభుత్వం మాటలకు, ఊకదంపుడు ఉపన్యాసాలకు మాత్రమే పరిమితమైందన్నారు.తెలంగాణ కోసం కొట్లాడిన నిజమైన ఉద్యమకారులకు ఇండ్లు, రేషన్ కార్డులు, సరైన గుర్తింపు, గౌరవాన్ని ఇవ్వలేకపోయిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నదని, నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ మేడి సంతోష్ , అబ్బ దాసి సుధాకర్, అబ్బ దాసి యాకయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కన్నం సందీప్, మండల యూత్ నాయకులు మేడి సాయి, వినోద్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, గుండె చంటి తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి లేరు.. ప్రత్యేక అధికారి రారు

### జల్లి గ్రామంలో పంచాయతీ పాలన కుంటుపడింది

### మూడు నెలలు గా తెరుచుకో ని పంచాయతీ కార్యాలయం



చెన్నారావుపేట, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని జల్లి గ్రామంలో పంచాయతీ పాలన కుంటుపడింది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఇప్పుడు గ్రామపంచాయతీలకు సర్పంచులు లేరు. ప్రత్యేక అధికారుల పాలన లో పంచాయతీలు నడుస్తున్నాయి. జల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మూడు నెలల క్రితం దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు.ఆయన స్థానంలో కనీసం ఇంచార్జి కార్యదర్శి కూడా నియమించలేదు. ఇటు గ్రామ పంచాయతీ కార్యదర్శి లేక, అటు గ్రామ ప్రత్యేకాధికారి రాక గ్రామ సచివాలయం తాళం తీయడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పర్యవేక్షణ కొరవడి సిబ్బంది కూడా సక్రమంగా పని చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో పరిశుద్యం , వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం కావడంతో వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, మురికి కాలువలు సకాలంలో శుభ్రం చేయకపోవడం, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదని అంటున్నారు. వీధి దీపాలు సక్రమంగా వెలగక రాత్రివేళ చీకట్లో ప్రజలు వీధుల్లో నడిచేటప్పుడు ఎక్కడ ఏ గుంతలు ఉన్నాయో తెలియక, విషపురుగులు ఏమైనా సందర్శిస్తున్నాయో తెలియక భయం భయంగా వెళ్లాల్సి వస్తుంది అంటున్నారు. కార్యదర్శి, ప్రత్యేక అధికారి లేక కార్యాలయం తెలుసుకోకపోవడంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, నిర్మాణ అనుమతులు ఇవ్వడం లో జాప్యం జరుగుతుండడం తో ఇబ్బంది పడుతున్నామం టున్నారు. వివిధ పనులపై గ్రామపంచాయతీకి వచ్చిన ప్రజలకు కార్యాలయం తాళం తీయకపోవడంతో తమ సమ స్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీ కార్యద ర్శు లు నియమించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### పంచాయతీ కార్యదర్శి నియమించాలి

జల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి దీర్ఘకాలిక సెలవులపై మూడు నెలలుగా వెళ్లడంతో , గ్రామ ప్రత్యేక ప్రత్యేక అధికారి గ్రామానికి రాకపోవడంతో పంచాయతీ కార్యాలయం తాళమే తీయడం లేదు, గ్రామంలో పరిశుద్యం, వీధి దీపాల నిర్వహణ సమస్యగా మారింది. తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయానికి వచ్చే వారికి కార్యాలయం తాళం వేసి ఉండడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. వెంటనే మా గ్రామానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి నీ నియమించి సమస్యలు పరిష్కరించాలి.

# కేంద్ర రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలి




### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు

గోవిందరావుపేట, జూన్ 12 (మేజర్ న్యూస్ సూర్య) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండలం కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రెండవ జిల్లా మహాసభలు గురువారం చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా గోవిందరావుపేటలో రైతులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం మహాసభ నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గుండు సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు సూడి కృష్ణారెడ్డి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని, పార్లమెంట్లో గిట్టుబాటు ధర చట్టం కోసం రైతులు పెద్ద ఎత్తున రెండు సంవత్సరాల నుండి ఆందోళన చేస్తున్న పార్లమెంట్లో చట్టం తేలేదని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంటు తెస్తాని హామీ ఇచ్చి రైతులను మోసం చేశాడని, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టం తెచ్చి వేలాది ఎకరాల భూమి అప్పజెప్పున్నారని పేర్కొన్నారు. రైతుల పోరాట ఫలితంగా మూడు నెలచట్టాలు రద్దుచేసి నూతనంగా జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా ఈ చట్టం తెచ్చారని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా రైతులు సంఘటితంగా ఆందోళన నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ రెండు లక్షల వరకు ఇస్తానని అమలు చేయలేదని, అనేక మంది రైతులు రెండు లక్షల పైన ఉన్న బాకీలు చెల్లించి ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాను రైతులు కాస్తు చేస్తున్న భూములు అన్నిటికీ ఇస్తానని గతంలో మూడెకరాల భూమికే రైతు భరోసా వర్తింపజేశారని, ఈ ఖరీఫ్ సీజన్లో ఎకరం నుండి మొదలుపెట్టి ఎన్ని ఎకరాలకు ఇస్తారో తెలియదని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వ ఇచ్చిన హామీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ములుగు జిల్లాలో వడగండ్ల వాన పడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, జిల్లాలో నకిలీ విత్తనాలతో మొక్కజొన్న రైతులు నష్టపోయారని వారికి ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు .రైతాంగ గిట్టుబాటు ధర కోసం, పోడు భూముల హక్కుల కొరకు అక్కుపత్రాలు వచ్చేవరకు పోరాటాలు నిర్వహించామని జిల్లాలో సాగునీటి సౌకర్యం లేక రైతులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములలో కాస్తు కబ్జాలో ఉన్న పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోడు భూములకు ఇంకా 40 వేల ఎకరాల భూమికి హక్కుపత్రాలు ఇవ్వలేదని, వారికి కూడా సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎండి గఫూర్ పాషా, తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, గుండు లెనిన్, ఓకే నాగేశ్వరరావు, సారయ్య ,బండారి నరసింహులు, నలబోయిన పాపారావు, కావిరి నాగయ్య, సురేష్ గజ్జల సుధాకర్, గౌరారపు చంద్రశేఖర్, కాంటెం సత్యం, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## పేదవాడి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర నాగరాజు

వర్ధన్నపేట జూన్ 12 (మేజర్ న్యూస్ సూర్య) : పేదవాడికి సొంత ఇంటి కళ నేరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణం లోని 12వ డివిజన్లో గురువారం ఇందిరామ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా స్థానిక పార్టీ నాయకు లతో కలిసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరామ్మ ఇండ్ల ప్రక్రియ నిరంతరంగా కో నాసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరామ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎవ్వరు కూడా ఆధైర్యపడ వద్దని ఇల్లు ఇప్పించే బాధ్యత తనదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ ఎమ్మడి సుధీర్ కుమార్, తహాశీల్దార్ విజయ్ సాగర్, ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైన సురేష్, యూతి అధ్యక్షుడు పత్రి భాను, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, ఎస్సీసెల మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, ఎండి అన్వర్, కొండేటి సుధాకర్, చీటురి రాజు, కొండేటి బాలకృష్ణ, పాపరావు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి, 12(మేజర్ న్యూస్ సూర్య): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఊకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మాజీ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి, నాయకులు పాల శీను,డిజె శీను, రావుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 12 మేజర్ న్యూస్: చిన్నపిల్లలు ఉండాల్సింది బడిలో కానీ పనిలో కాదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. చిన్న పిల్లలు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఐక్య రాజ్య సమితి తీసుకున్న ఈ నిర్ణయంతో యావత్తు ప్రపంచం బాల కార్మిక నిర్మూలన కోసం కదులుతుందని తెలిపారు. బాలకార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా నడవాలని వారన్నారు. పాఠశాల ఆవరణంలో జడ్జి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ , సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు, ఎం.డి. రఫీక్,



ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, సరోత్తం రెడ్డి, శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యా బోధన

### తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకులు సోమిరెడ్డి

### జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ

గణపురం రూరల్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యా బోధన ఉంటుందని పిల్లలందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, పిల్లలందరిని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకులు సోమిరెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత యూనిఫాం, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య




అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భం గా జేడీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరిని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, హెచ్ఎం దేసు సతీష్ కుమార్, భరత్ కుమార్, శకీరాబేగం, కుమారస్వామి, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సదానందం, ముస్తాఖ్, పీడి సరిత తదితరులు పాల్గొన్నారు.






# రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### టి యు డబ్ల్యూ జే ఐ జే యు అధ్యక్ష, కార్యదర్శులు: క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 12 మేజర్ న్యూస్:వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు రక్తం అందించడం కోసం ఐటీ మాస్టర్ యాజమాని శంకర్ , తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు)జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటి మాస్టర్ క్యాంపస్ లో ఈనేల 14 న మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని యు డబ్ల్యూ జే ఐ జే యు అధ్యక్ష, కార్యదర్శులు: క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్ లు అన్నారు. 2011 సంవత్సరం నుండి ఐటీ మాస్టర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేపడుతున్న రక్తదాన కార్యక్రమానికి మా వంతుగా సహకారం అందించడం జరుగుతుందని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాము తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అన్ని మండలాల నుండి జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 12 మేజర్ న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారండిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం మొదలైన దృష్ట్యా వివిధ రకాల క్రిమి కీటకాల నుండి వచ్చేటువంటి జబ్బులు, అంటువ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, దోమలు కుట్టకుండా, పుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతీ పి హెచ్ సి, ఉప కేంద్రాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీం ను ఏర్పాటు చేయాలని, యాక్షన్ ప్లాన్ సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ప్రతి యొక్క గర్భిణీ స్త్రీ వివరాలు డెలివరీ డేట్ నమోదు చేయాలన్నారు. పీహెచ్ సీ లో అన్ని కంప్లీట్ ప్రొఫైల్ కలిగి ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ప్రతి ఒక్క క్షయ వ్యాధిగ్రస్తునికి న్యూట్రిషన్ కిట్ విధిగా అందించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. ఆశాలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, పిఓ లు ఉమాదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, మెడికల్ అధికారులు డెమో శ్రీదేవి, సూపర్వైజర్లు, సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### హనుమకొండ న్యూ శాయంపేట పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం ,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య: భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ న్యూ శాయంపేట లోని పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటి నీళ్ళు పోశారు. పాఠశాల ఆవరణలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ముందు తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అనేది అందుబాటులో ఉండాలన్నారు. సాధారణమైన విద్య కాకుండా నాణ్యమైన విద్యా బోధన అందుబాటులో ఉండాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిబద్ధత, జవాబు దారితనం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులు చదువులతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు సన్నద్ధమై పాఠ్యాంశాలను బోధించాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులనే కాదు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప్రేరణ పొందుతూ ఉండాలన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తెలియజేసినట్లు వెల్లడించారు. తనకు విద్య, వైద్యం అనేవి రెండూ చాలా ఇష్టమైనవని పేర్కొన్నారు. విద్య వైద్య కార్యక్రమాలకు ఎప్పుడు పిలిచినా కూడా తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి నాలుగు జిల్లాల డీఈవోలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావడానికి, వచ్చిన పిల్లలని విద్యాపరంగా ఎలా అభివృద్ధి చేయాలి, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవడం, పాఠశాలలో తాగునీరు సరఫరా, టాయిలెట్స్ నిర్వహణ, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం ఇలా అనేక అంశాలపై డీఈవోలతో నిర్వహించిన సమావేశంలో చర్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం కింద జిల్లా, రాష్ట్రంలో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతుందన్నారు . ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మిగతా రంగాల కంటే విద్యా బోధనలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. పాఠశాలను మోడల్ స్కూల్ లా తీర్చిదిద్దాలన్నారు. ఎంపీగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సహాయాన్ని అందజేస్తాం అని పేర్కొన్నారు. గతంలో తన ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామగ్రిని అందించినట్లు తెలిపారు. గతంలో ఫౌండేషన్ ఛైర్పర్సన్ గా పాఠశాలకు రెండుసార్లు వచ్చానని, ఇప్పుడు పాఠశాలకు ఎంపీగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున పాఠశాలకు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన సాగుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రతి తరగతి గదిలో ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 135 పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కంప్యూటర్ బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణతో విద్యార్థులలో పురోగతి కనిపిస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలల చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. విద్యార్థుల చదువుతోపాటు వారి ప్రవర్తన లోను మంచి మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ మనోజ్ కుమార్, కాజీపేట పురుషోత్తం, శ్రావణ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాధ తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధ్యాయులు విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### జనగామ డిపివో నాగపూరి స్వరూప

స్టేషన్ ఘనపూర్, జూన్12,మేజర్ న్యూస్(సూర్య):పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జనగామ డిపివో,మండల స్పెషల్ ఆఫీసర్ నాగపూరి స్వరూప అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలను డిపివో గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ ఎలా వండుతున్నారు. బియ్యం స్టాక్ ఎంత ఉంది,ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వచ్చారు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను ఆమె పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సకల సదుపాయాలు అందజేస్తుందని వాటిని ప్రతి విద్యార్థికి అందేలా చూడాలన్నారు.బడి బాట ద్వారా అవగాహన కల్పించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు.అనంతరం డిపివో విద్యార్థులకు టెకట్స్ బుక్స్,స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పాఠశాలలో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింగరావు, పంచాయతి కార్యదర్శి నరేష్,హై స్కూల్ హెచ్ ఎం రఘుజీ,ప్రైమరి స్కూల్ హెచ్ ఎం చైతన్య,కారొబార్ కొడేపాక శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





## మాగంటి గోపీనాథ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### గోపీనాథ్ చిత్రపటానికి నివాళులు కుటుంబానికి పరామర్శ

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య):జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించుకున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయనేతగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తో భేటీ

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లి విజయవంతంగా ముగించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారని తెలిపారు.

## బీసీ బాలుర హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు



కమలాపూర్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :- కమలా పూర్ బీసీ బాలుర హాస్టల్‌లో కొత్త విద్యార్థుల ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వార్డెన్ కట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వారికి కూడా ప్రభుత్వం నిర్దేశించిన పరిమిత సీట్లలో ప్రవేశానికి అనుమతి ఉందన్నారు. హాస్టల్‌లో ప్రవేశం కోరుకునే విద్యార్థులు కులం, ఆదాయం, ఆధార్, రేషన్ కార్డు, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకుని రావాలని సూచించారు. ఆదాయం సర్టిఫికెట్ ఒరిజినల్, మిగతా సర్టిఫికెట్స్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ కట్టయ్య తెలియజేశారు.

# ప్రయివేట్ స్కూలు వద్దు.. అంగన్వాడియే ముద్దు



### ఘనంగా అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాలు

### మండల విద్యాశాఖ అధికారి కళావతి

### ఐసిడిఎస్ సూపర్వైజర్లు సావిత్రి, శ్రీదేవి

దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య):అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా గురువారం దేవరుప్పుల మండలంలోని చిన్నమదూర్, కడవెండి గ్రామాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, సావిత్రి ఆధ్వర్యంలో పిల్లలు తల్లులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. 3 సంత్సరాల లోపు చిన్నారులందరిని అంగన్వాడి కేంద్రాలకు పంపాలని, వారికి నూతన విద్యా విధానం ప్రకారం ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సూచించారు. చిన్నారులకు షోష్టికాహారంతో పాటు ఇతర కార్యక్రమాలు, ఆటలు, పాటలు బోధించడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కళావతి పాల్గొని మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజుల భారం తగ్గించడానికి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కొనసాగుతున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవాలి





## డీఈఓ రవీందర్ రెడ్డి

మహబూబాబాద్ టౌన్ జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో పాఠశాల పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులను డబ్బు చప్పుళ్ల తోటి పాఠశాలకు ఆహ్వానించారు. పాఠశాలను మామిడాకు తోరణాలు పూల దండలు తోటి సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రునాయక్హాహాఅధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి బ్రాహ్మణపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారని,హాహావేసవి సెలవుల్లోహానెలరోజుల పాటుహాసమ్మర్ క్లాసెస్ నిర్వహించడం ఇక్కడ ఉపాధ్యాయుల పని విధానానికి నిదర్శనమని అన్నారు. బ్రాహ్మణపల్లి పాఠశాల బెస్ట్ ప్రాక్టీసెస్ లో మహబూబాబాద్ జిల్లా నుండి ఎంపికై రాష్ట్రస్థాయిలో మంచి పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉందని దీనికి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. బ్రాహ్మణపల్లి పాఠశాలకుహాహాకొమ్ముగూడెం, లక్ష్మీపురం తండా నుండి వచ్చే విద్యార్థులకు ఎన్జీవోల సహకారంతో రవాణా సౌకర్యం ఖర్చు భరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో పాటుగా పాఠశాలలో ఆట వస్తువులుహాహాల రోజుల్లో సమకూర్చడానికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి గ్రామంలోని అందరిని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేటట్లు చూడాలని సలహా ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ భవిష్యత్తులోహాహారాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాలెండర్ డీఈవో గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు పూజారి వీరయ్యహాహాపాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షరీఫ్, అఫ్రోజ్, ఎలుగు మహేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి నుండే శ్రీ భూనిలా సమేత వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు...

### బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం...



కేసముద్రం, జూన్ 12: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురంలోని శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నేడు ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. శుక్రవారం నుండి సోమవారం వరకు నాలుగు రోజులపాటు ఘనంగా నిర్వహించను న్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శుక్రవారం అభిషేకంతో మొదలై, 14వ, తేదీ శనివారం రోజున హెూమాలు, ధ్వజారోహణము, ఆదివారం 15వ తేదీ నాడు స్వామి వారి కళ్యాణం, మహా అన్నదానం, స్వామివారి ఊరేగింపు సాయంత్రం 4 గంటలకు మొదలై మోహన్ టాకీస్ వరకు కొనసాగనుంది. సోమవారం 16వ తేదీ చక్రస్నానం, పుష్పయాగం హెూమాలు పూర్ణాహుతి ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణ కృప కటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలం మురళి, కోశాధికారి కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు అంబటి మహేందర్ రెడ్డి,బాణాల నాగరాజు కోరారు.

## ఆర్టీసీ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరిన డిపో మేనేజర్ ఎం శివప్రసాద్



మహబూబాబాద్ టౌన్ జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించబడును అని డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమము మధ్యాహ్నం 03:00 నుండి 04:00 గంటల వరకు క్రింది సెల్ నెంబర్ నందు కాల్ చేసి మీ యొక్క సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు .ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ పరిసర ప్రజలు ప్రయాణికులు పాల్గొని తమ తమ యొక్క సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా డిపో మేనేజర్ కోరడం జరిగినది . సంప్రదించవలసిన నెంబర్. 8500324880

# ఘనంగా పాఠశాలలు పునః ప్రారంభం...






### మామిడి తోరణాలు, పూలతో పాఠశాల అలంకరణ... పుష్పగుచ్చాలు అందజేసి విద్యార్థులు, తల్లిదండ్రులు ను స్వాగతించిన తాళ్లపూస పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం.. తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ సందర్శించిన ఎంపీడీఓ క్రాంతి..



కేసముద్రం,జూన్ 12: జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా మండలంలోని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఆధ్వర్యంలో పాఠశాలను మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరించా రు. నూతన విద్యా సంవత్సరం (2025-26) ప్రారంభం సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరైన కేసముద్రం ఎంపీడీవో క్రాంతి,ఇతర అధికారుల ను, గ్రామ పెద్దలు,పుర ప్రముఖులను, విద్యార్థినీ విద్యార్థులను,తల్లిదండ్రు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తో పాటు ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో క్రాంతి విద్యార్థులకు చక్కని సలహాలు సూచనలు అందజేయడంతో పాటు వారికి ప్రభుత్వం అందజేసిన ఉచిత యూనిఫామ్,పాఠ్య పుస్తకములు,నోట్ బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎంపిడిఓ క్రాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ కమిటీ చైర్మన్ నరేటి మల్లేశ్వరి,పాఠశాల శ్రేయోభిలాషి నరేటి కొమురయ్య,కందుకూరి దాసు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ దుస్స సుధాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- ప్రైవేట్ స్కూల్ బస్ ఫిట్నెస్ లను తనిఖీ చేయాలి**

**- ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి**

**- తీన్మార్ మల్లన్న టీం కమలాపూర్ మండల అధ్యక్షులు సాగర్**



కమలాపూర్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :- ప్రభుత్వ నిబంధనలను పాటించని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తీన్మార్ మల్లన్న టీం కమలాపూర్ మండల అధ్యక్షులు కోవరాజు సాగర్ డిమాండ్ చేశారు. జూన్ 12 నుండి బడులు తెచ్చుకోనున్న నేపథ్యంలో విద్యాశాఖ ప్రైవేటు విద్యాసంస్థల మీద దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని పాఠశాలలు అనుమతి లేకుండా నడుస్తున్నాయని మరికొన్ని పాఠశాలలలో ప్రామాణికలు, సదుపాయాలు, స్కూల్ బస్ ఫిట్నెస్ లో లేకుండా ఉన్నాయని అటువంటి పాఠశాలలను గుర్తించి వాటిని మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాన్య మధ్యతరగతి కుటుంబ పిల్లలు ప్రైవేటు పాఠశాలలో చదవాలంటే లక్షల్లో ఫీజులు వెచ్చించాల్సి వస్తుందని, ఎల్కేజీ నుండి తల్లిదండ్రుల రక్తం తాగుతున్న కార్పొరేట్ విద్యాలయాల పై ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి విద్యాశాఖకు మంత్రి లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజు దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి గుర్తిస్తాయిలో కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల కట్టడికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయాలని లేని పక్షంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కమలాపూర్ మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్నాయా లేదో చూసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడపని పాఠశాలల మూసివేతకు పోరాటం నిర్వహిస్తామన్నారు. మండల విద్యాధికారి వెంటనే ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయాలని కోరారు.

# ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 12.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గురువారం మదీనా ఫర్టిలైజర్ షాప్ నందు విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్,లైసెన్స్ ఇన్‌వాయిస్‌లు ప్రిన్సిపల్స్ సర్టిఫికెట్లు,గోడౌన్లు,ప్రతి ఉత్పత్తి విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు తదితర రికార్డులను,గోడౌన్ లలో స్టాక్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.మండలంలో పలు షాపులలో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంజీ,విజిలెన్స్ బృందం సీఐ ఎండీ హన్నన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్ ప్రావిణ్య కు వినతి పత్రం అందజేసిన అంబాల గ్రామస్తులు





కమలాపూర్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :- అంబాల గ్రామంలోని కేశవాపూర్ రోడ్డు నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిలో అంబాల గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రోడ్డును ఆక్రమించి ఇల్లు కట్టడమే కాకుండా కాంపౌండ్ వాల్ కూడా నిర్మిస్తున్నారని వెంటనే ఆ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు గురువారం అంబాల రైతులు వినతి పత్రం అందజేశారు. 506 సర్వే నంబర్ గల భూమి ప్రభుత్వ భూమి అని ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా భూములను కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని అన్నారు. గత నెల 11 వ తేదిన కమలాపూర్ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగిందని ఇప్పటి వరకు అక్రమ నిర్మాణాలు కూల్చివేయకపోగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రోడ్డు వెడల్పు తగ్గి ఒక వాహనం వెళ్తే మరొక వాహనం ఎదురుగా రావడానికి అవకాశం లేకుండా పోయిందని రైతులు కలెక్టర్ ముందు వాపోయారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారి పై కఠిన చర్యలు తీసుకుని రోడ్డు వెడల్పు పెంచేలా చూడాలని ఆ లేఖలో పేర్కొన్నారు. తప్పకుండా ఎమ్మార్వో ద్వారా పూర్తిస్థాయిలో నివేదిక తీసుకుని ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెత్తె మొగిలి, సారయ్య, రమేష్, భద్రయ్య, రవి, సారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం




## జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ టౌన్ జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బుధవారం "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం" పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మహబూబాబాద్ మరియు సిడబ్ల్యూసిహమహబూబాబాద్ వారి అద్వర్యంలో న్యాయస్థాన ప్రాంగణం నుండి తొర్రూర్ బస్టాండ్, తహసీల్దార్ కార్యాలయం మీదుగా కోర్ట్ వరకు జరిగిన ర్యాలీలోహజిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ పాల్గొని వారు మాట్లాడుతూ. న్యాయ చైతన్య సదస్సుల ద్వారా అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి మన వంతు కృషి చేయాలని వారు తెలిపారు, చాలావరకు తల్లిదండ్రులకు వారి ఆర్థికలేమి కారణంగా తమ పిల్లల్ని పనులకు పంపిస్తున్నారని అలా పిల్లల్ని పనులకు పంపించడం వలన వారి బాల్యం మొత్తం కూడా చదువు లేక క్రమశిక్షణ లోపించి చెడు అలవాట్లకు లోనై, భవిష్యత్తులో వారు సంఘవిద్రోశక్తులుగా మారే అవకాశం ఉంటుంది. అందుకని 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ తప్పని పరిస్థితుల్లో పాఠశాలలకు పంపించాలని, అలాకాకుండా పనులకు పంపించినట్లైతే పంపించినవారు మరియు పనిలో పెట్టుకున్నవారు ఇద్దరు కూడా శిక్షార్హులేనని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమములో ప్రధాన న్యాయమూర్తి పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అదనపు జూనియర్స్ కృష్ణ తేజ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్, నాగవాని జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ప్రేమ్ చంద్ మరియు సభ్యులు ప్రభుత్వ న్యాయవాది నగేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, మహబూబాబాద్ జిల్లా కోర్టు కార్య నిర్వహణ అధికారి క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది మరియు సఖీ, భరోసా, సత్యార్థి కైలాష్ ఫౌండేషన్ మొదలైన మహిళా సంబంధ శాఖల సభ్యులతో పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయడంలో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ పాలకులు విఫలమయ్యారు.




## -కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి.

## -సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్..

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.జూన్ 12.సిపిఐ బయ్యారం మండల మూడవ మహా సభ సంతులాల్ పోడు తండా గ్రామంలో గంగనబోయిన రాజు,బోడ కాంతి అధ్యక్షతన నిర్వహించారు.మహసభకి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బి.విజయసారది, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ మహ సభ ప్రారంభిస్తు కామ్రేడ్ గుగులోత్ భద్రు స్థూపవిష్కరణ చేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని దాని వాళ్ళ నిరుద్యోగం కూడా పెరిగిపోతోందని విమర్శించారు.మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు.ఈ ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని అన్నారు.స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగ రెడ్డి మహిళా సమక్య జిల్లా నాయకురాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు,గుగులోత్ రవి నందా, నీలావతి, మౌనిక తోకల వీరన్న, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

### మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి...



కేసముద్రం, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు పెద్ద పెద్ద హోదాలలో ఉన్నారన్నా రు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ పెంచడానికి మేమంతా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు బ్యాడ్జీలను ఇంకా ఇతరత్రా అవసరాలను తీర్చడానికి మేము ముందుంటా మన్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్సి లో 100 శాతం ఫలితాలు సాధించినందు కు ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రచారం కోసం ముద్రించి న కరపత్రాలను మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలంటే బడుగు బలహీన వర్గాల పాఠశాల అనుకోకూడదని,ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు.గొప్పలకు పోయి ఆర్థికంగా నష్ట పోకూడదన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివించడం మన హక్కుగా, బాధ్యత గా ప్రతి ఒక్కరూ భావించాలని,పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు ఒకరిని చూసి ఒకరు స్టేటస్ కి పోయి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వారికి చదువు ఒక భారంగా మారుతుంద న్నారు. ఇలాంటి పరిస్థితుల నుండి బయటపడి అందరూ ప్రభుత్వ విద్యను పొందాలని ప్రధానోపాధ్యా యులు చీకటి వెంకట్రాం నరసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ శాలువాతో సన్మానించారు.అలాగే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆప్ చైర్ పర్సన్ ఎండి సలీమా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### మహిళా సంఘం సభ్యుల చొరవతో తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల



పెద్దవంగర, జూన్ 12, (సూర్య న్యూస్)విద్యార్థులు లేక గత కొంతకాలంగా మూతపడిన ప్రభుత్వ పాఠశాల ఎట్టకేలకు తెరుచుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. పెద్దవంగర మండలంలోని రాజమాన్ సింగ్ తండాకు చెందిన ప్రాథమిక పాఠశాల కొంతకాలంగా విద్యార్థులు లేక మూతబడింది. ఇప్పుడు మాత్రం తండావాసులు ముఖ్యంగా మహిళ సంఘం సభ్యులు అందరూ కలిసి విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపాలనే లక్ష్యంతో ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ కు విన్నవించుకోగా వెంటనే ఒక ఉపాధ్యాయుడితో కలిసి వచ్చి, తండా స్పెషల్ ఆఫీసర్ పి కళాధర్ తో కలిపి స్వయంగా మూతబడిన పాఠశాలను తెరిపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల వద్దు-ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరిస్తూ, ఈ పాఠశాల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల తెరుచుకోవడానికి విఓ భద్రమ్మ చేసిన ఎనలేని కృషి మరువలేమని, విద్యార్థులు మంచిగా చదువుకొని పై స్థాయికి వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం రమణ చారి, పంచాయతీ కార్యదర్శి మహేష్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాల చీకటి సామ్రాజ్యంపై నిజాయితీ అనే వెలుగు జెండాను ఎగురవేసిన రేవూరి



**- మచ్చలేని మంచి మనసున్న నేత రేవూరి ప్రకాష్ రెడ్డి**

**- ప్రజల గుండెల్లో చెరిగిన ముద్ర వేసుకుంటున్న రేవూరిని చూసి ఓర్వలేని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు.**

**- తప్పుడు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారు.**

**- పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఒకటే**

**- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**

– ఆత్మకూరు జూన్ 12, మేజర్ న్యూస్ (సూర్య):పరకాల నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు,దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలతో భయభ్రాంతులకు గురవుతున్న పరకాల ప్రజలకు నేను మీకు అండగా ఉంటాను, అవినీతిని అంతం చేస్తామని పంతం పట్టిన రేవూరి ప్రకాష్ రెడ్డిని పక్షం (15 )రోజులలోనే ఎమ్మెల్యే గా గెలిపించారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కరుడుగట్టిన భూకబ్జాదారులను మట్టికరిపించి ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. గూండాయిజం రౌడీయిజం అంతం చేసి అభివృద్ధి చేసి నియోజకవర్గనికి ప్రభుత్వ నుంచి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేసిన చరిత్ర రేవూరి ప్రకాష్ రెడ్డి దని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆత్మకూరు మండలంలోని రెండు గ్రామాలు పెంచికలపేట, కామారం ఎస్సీ కార్పొరేషన్ నుంచి దళితులకు వ్యవసాయ భూములను,అనేక సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర ఎమ్మెల్యే రేవూరి కుంది. గత పది సంవత్సరాలుగా పరకాల నియోజకవర్గంలో టిఆర్ఎస్ నేతల అరాచకాలు,అక్రమాలు భూకబ్జాలు దాడులు దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సమయంలో నేను మీకు అండగా ఉంటా, అభివృద్ధి చేస్తానని ముందుకు వచ్చిన నేత రేవూరి ప్రకాష్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పరకాల నియోజకవర్గంలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూలును నిర్మాణం చేయడంతో పాటు కోట్లాది రూపాయలతో సిమెంటు రోడ్లు,బిటి రోడ్లకు నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే రేవూరి కే దక్కుతుందన్నారు. అవినీతిపరులను తన చెంతకు రాకుండా పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ అందిస్తున్న ఘనత రేవూరి దే అన్నారు. నీతి నిజాయితీగా ఉన్నవారికి అండగా నిలుస్తూ పరకాల నియోజకవర్గ ప్రజల ఆదరభిమానాలను చూరగొంటున్నారు. ఓరువలేని ప్రతిపక్షాలు, కొందరు వ్యక్తులు పదవులు కోల్పోయిన కొందరు కుట్ర చేసి తప్పుడు ప్రచారాలు చేస్తే పరకాల నియోజకవర్గంలోని ప్రజలు తిప్పికొడతారన్నారు. పరకాల నియోజకవర్గంలో ఏ వర్గం లేకుండా అందరూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరి నేతల మాట ఒకటే ,ఒకే బాటగా సాగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్,వివిధ మండలాల అధ్యక్షులు అప్పం కుమారస్వామి, దొమ్మాటి కృష్ణకాంత్,మండల ఉపాధ్యక్షులు రాఘవ, రాజకుమార్ ప్రధాన కార్యదర్శి వినయ్, వెంకటేష్ నాయకులు సుమన్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**- గోపాల్ పూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు**

**- ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా చూసుకోవాలి**

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్**

కమలాపూర్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :– హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపాల్ పూర్ గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని గ్రామములోని సుమారు 60 మంది పాల్గొని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ గోపాల్ పూర్ గ్రామంలో పర్యటించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో వర్షాకాలంలో చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారంలో రెండు రోజులు మంగళవారం,శుక్రవారం డ్రై డేను విధిగా పాటించాలని సంబంధిత ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు సూచించడం జరిగిందన్నారు. ఏమైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలను కోరారు. ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ రోహిత్, హెల్త్ అసిస్టెంట్స్ గోవర్ధన్, రాము, ఏఎన్ఎం సంపూర్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సుల నుసద్వినియోగం చేసుకోండి.

### -బయ్యారం తహశీల్దార్ నాగరాజు.





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య.జూన్ 12.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో,దర్మాపురం రెవిన్యూ పరిధిలో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అనంతరం రైతుల నుండి బయ్యారం 116,ధర్మాపురం 103 వినతులు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్,రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందజేసిన డిఇఓ




జనగామ టౌన్ జూన్ 12(సూర్య):-ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట మరియు పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ ఓబులకేశ్వపూర్ పాఠశాలలో జిల్లా విద్యాశాకాధికారి శ్రీ దర్శనం భోజన్న మరియు మండల విద్యాశాకాధికారి శంకర్ రెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిళ్ళ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం 40 మంది విద్యార్థులను నమోదు చేసి నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బత్తెపు ఉమ, ఉపాధ్యాయులు సంధ్య, సూర్యనారాయణ,ఆడెపు శ్రీధర్, దామోదర్ రెడ్డి,శమీమ్,విష్ణుమూర్తి,రవీందర్,శాంతికుమారి,రవి కుమార్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ తనిఖీలు



జనగామ టౌన్. జూన్ 12(సూర్య):-విద్యాసంస్థలు పున ప్రారంభం దృష్ట్యా రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక జనగామ చౌరస్తాలో విజిలెన్స్ అధికారి పాహిమా సుల్తానా( అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని మూడు స్కూలు బస్సులను సీజ్ చేయడం జరిగింది .సాన్ మరియా స్కూల్ సంబంధించి రెండు స్కూల్ బస్సులను మరియు న్యూ క్రియేషన్ స్కూల్ సంబంధించి ఒక బస్సు సీజ్ చేయడం జరిగింది.

# తెరుచుకున్న బడి తలుపులు





**- ఆట పాటలకు ఇక సెలవు**

**- బడి బాట పట్టిన విద్యార్థులు**

**- భీంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ చేసిన జిల్లా కార్యనిర్వహణ అధికారి విద్యాలత**

కమలాపూర్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల వ్యాప్తంగా గురువారం బడుల తలుపులు తెరుచుకున్నాయి. మొదటి రోజు కావడంతో తక్కువ సంఖ్యలో విద్యార్థులు బడులకు హాజరయ్యారు. కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా జిల్లా కార్యనిర్వాహణాధికారి విద్యాలత హాజరై విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్ లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలోనే మౌలిక వసతులు, విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, పాఠశాల పరిసర ప్రాంతాలలోని పరిశుభ్రత ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలత మాట్లాడుతూ భీంపల్లి గ్రామంలో 14 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 19 వరకు బడి బాట కార్యక్రమం నడుస్తున్న తరుణంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించాలన్నారు. లక్షలు ఖర్చు చేస్తూ ప్రైవేటు పాఠశాలలో చేర్పించి విద్యార్థుల మెదళ్లు మొద్దుబారకుండా వేలకు వేలు ఖర్చు చేస్తూ స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్ లు అందిస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చేర్పించి ఆర్థికంగా కుటుంబం దెబ్బతినకుండా ఉండేవిధంగా ప్రభుత్వ పాఠశాలలోనే వారి పిల్లలను చేర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు మొదలగు అన్ని రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించి చదువులలో, క్రీడలలో ఉన్నత స్థాయికి చేరే విధంగా ఉపాధ్యాయులే తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణపై, వారి పిల్లల చదువుపై ఎప్పటికప్పుడు పరిశీలించుకుని ఉపాధ్యాయులతో చర్చించి నాణ్యమైన విద్య అందే విధంగా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలోని మురుగునీరు నిల్వ ఉండకుండా ఉపాధి హామీ పథకం కింద నిర్మాణం చేపట్టే సామూహిక ఇంకుడు గుంతకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని, ప్రతి ఇంటిలోనూ వ్యక్తిగత ఇంకుడు గుంత నిర్మించుకోవాలని కోరారు. ఇంకుడు గుంత నిర్మాణం వలన భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకుంటే దోమలు, ఈగల భారీ నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో ఉచితంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకునే వెసులుబాటు కల్పించిందని, ఇప్పుడు కొంత కావలసిన ఇంటి యాజమానులు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గాని, బోరు బావుల వద్ద గాని, ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద గాని, పాఠశాలల వద్ద గాని, ఆసుపత్రిలో వద్ద గాని తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్, సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామైక్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చిచెట్ల తొలగింపు



కమలాపూర్ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య :-కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామం నుండి భీంపల్లి గ్రామానికి వెళ్ళే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లు పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక చాలా ప్రమాదాలు జరిగాయి. గమనించిన ఉప్పల్ యూత్ సభ్యులు సీఐ హరికృష్ణ కు సమాచారం అందించారు. స్పందించిన సీఐ హరికృష్ణ వెంటనే అక్కడకు చేరుకుని రోడ్డుకు ఇరువైపులా వాహనదారులకు ఇబ్బందిగా మారిన చెట్లను జేసిబి సహాయంతో తొలగించారు. వర్షాకాలం దృష్ట్యా సకాలంలో సమాచారం అందించి చెట్ల తొలగింపునకు కృషి చేసిన ఉప్పల్ యూత్ సభ్యులను సీఐ హరికృష్ణ అభినందించారు. గ్రామాన్ని కాపాడాల్సిన బాధ్యత యువత పై ఉందని గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొయ్యడ రాజు,యూత్ సభ్యులు నాగరాజు, రాణా ప్రతాప్, తాళ్ళ శ్రీధర్,పరమేష్,రాములు,గట్టయ్య,అనిల్,అజయ్,చిరంజీవి,సాయి,రాకేష్ పాల్గొన్నారు.



## వేములవాడ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలి...
## టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్..
## ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత..



కేసముద్రం, జూన్ 12: వేములవాడ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, నాగారం మాజీ సర్పంచ్ పరకాల బిక్షం గురువారం మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దస్రూ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సందర్భంలో ఇల్లందు మహబూబా బాద్ కేసముద్రం కాట్రపల్లి నాగారం గ్రామాల మీదుగా వేములవాడ దైవదర్శనానికి వెళ్లే భక్తుల కొరకు రవాణా సౌకర్యం కల్పిస్తూ మరల కొత్త బస్సు సర్వీసులను పునః ప్రారంభించి ప్రజలకు కాలేజీలకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ ను కోరారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే బస్సు సర్వీసులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ తెలిపారు.

## జీవితాంతం ప్రజా సేవలోనే ఉంటా
## కిసాన్ సిఇఒ డాక్టర్ వివేక్



డోర్నకల్ జూన్12: మేజర్ న్యూస్ (సూర్య)సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువై వారి ప్రతి కష్టంలో తోడుగా ఉంటున్నా డాక్టర్ వివేక్ తన జన్మదినం సందర్భంగా నీడ లేని పేద గిరిజన కుటుంబం కోసం తాను స్వంత ఖర్చులతో నిర్మించిన నూతన గృహాన్ని ప్రారంభించారు బహుజనవాది, డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ డోర్నకల్ మండలంలోని హుణ్య తండా గ్రామపంచాయతీలో నిరుపేద గిరిజన కుటుంబం నిలువ నీడ లేక తల్లడిల్లుతుంటే గతంలో చూసి చలించిపోయిన డాక్టర్ వివేక్ పూర్తిగా తానే ఖర్చును భరించి ఇల్లు కట్టించి, తన పుట్టినరోజు సందర్భంగా ప్రారంబించి, గొప్పమనసును చాటుకున్నారు.తన జీవితంలో గుర్తుండి పోయే క్షణం ఈరోజని, నా..జన్మదినం సందర్భంగా, నేను ఈ పేదకుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చినందుకు చాలా తృప్తిగా ఉందని తెలిపారు.

# బడిబాట పట్టిన పిల్లలు

జనగామ టౌన్. జూన్ 12(సూర్య):-బడిలో పుస్తకాల పఠనంలోగురువుల బోధనలోజ్ఞానాన్ని పొందుకునే నేర్పరితనం.కానీ ఇవేవీ లేకుండానేఆనందాలను పొందకుండాతల్లికి దూరంగ, తండ్రికి దూరంగాఆలనలేక పాలన లేకఎంతో మంది పిల్లలుగనిలో ఖారానాలో మగ్గుతున్నారు.చదవు లేక బుద్దులు నేర్పే వారు లేకగాడి తప్పుతున్నారు.చెత్త కుప్పల్లో చిత్తు కాగితాలు ఏరుతూగంజాయి పీల్చుతూవైట్నర్ మత్తులో జోగుతున్నారుఎండురెక్కలు,పుండు రెక్కలతో సావాసం చేస్తునారు.ఇప్పటి దాకా ఎంతో మంది తమ బాల్యాన్ని కోల్పోయారు. కోల్పోతూనే ఉన్నారు. నేడు బాలకార్మిక వ్యతిరేక దినం.నేటి బాలలే రేపటి పౌరులు. పౌరులు బాగుంటేనే దేశం బాగుంటుంది. అందుకే చిన్నపిల్లలతో పని చేయించడాన్ని వ్యతిరేకించాలి. హెూటళ్లల్లో, దుకాణాల్లో, దాబాల్లో పని చేసే వారికి చేయూతనిద్దాం. నాకు చిన్నపిల్లలంటే చాలా ఇష్టం. వాళ్ల ఆటలు, పాటలు చాలా చాలా ఇష్టం. ఇప్పటికీ నేను చిన్నపిల్లలతో ఆడుతుంటాను. చిన్నపిల్లలతో పనిలోకి పంపిస్తున్న ఎంతో మంది తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చాను. ఎలాగూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతుంటారు కాబట్టి స్కూల్ బ్యాగ్స్, నోట్సులు, పెన్నులు ఆఖరకు పరీక్షలు అప్పుడు స్కేలు కంపాక్స్ బాక్స్ రబ్బరు పెన్సిల్ తో సహా కొనిచ్చి చదువు ముందుకు కొనసాగటానికి కాస్త సాయం చేద్దాం తల్లిదండ్రులకు, పౌర సమాజానికి నా విజ్ఞప్తి ఒక్కటే, పిల్లలను పనికి పంపించకండి. వారిని చదువుకోనియండి..ఎదగనీయండి..ఎందుకంటే భావి భారతం వారి చేతుల్లో ఉంది. కాలిబాట మాత్రమే ఉన్న ఆదివాసి గిరిజన తండాలకు గ్రామాలకు నిత్యావసరాలు, పళ్ళు,రగ్గులు ఇలా రకరకాలుగా సహాయం చేయడానికి వెళ్ళినప్పుడు మీ పిల్లలను ఏం పనికి పంపిస్తున్నావ్ అని వాళ్ళ వైపునే ఉండి అడిగినట్టు పిల్లల తల్లిదండ్రులను అడుగుతాను దానికి వాళ్ళు పని లేదు ఇంటి దగ్గరే మేం పనికి పోయి వచ్చేసరికి ఇల్లు చూసుకుంటది అని కొందరు, మాతో పాటు పనికి అని కొందరు, సమాధానం ఇస్తారు. అప్పుడు నేను వాళ్ళతో కాసేపు మాట్లాడి చదువుకోవడం వల్ల అందరికీ ఉద్యోగాలు రావు కానీ జ్ఞానం వస్తుంది దాని వల్ల సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుంది కనీసం చదివించండి పెద్దయ్యాక వ్యవసాయం, వ్యాపారం చిన్నపాటి ఉద్యోగం అనేది ఆలోచించవచ్చు కానీ ముందు అయితే బడికి పంపండి వారితో మాట్లాడి నచ్చ చెబుతూ ఉంటాను. ఇది భారతీయ పౌరుడిగా నా దేశ అభ్యున్నతికి నా వంతు బాధ్యతగా చేస్తున్నాను మరి మీరు,? కనీసం మీకు తెలిసిన వాళ్ళు పిల్లలను పనికి పంపిస్తే వారితో మాట్లాడి బడి బాట పట్టేలా చేస్తారని ఆశిస్తున్నాను, ప్రభుత్వం కూడా ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ అని పథకాలను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఎంతో మంది పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. మనమూ చేయీ చేయీ కలిపి మన వంతు బాధ్యతగా బాలకార్మిక రహిత భారతదేశాన్ని తయారు చేద్దాం.జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు యాదవ్

## కాజీపేట మండలం లోని రాంపూర్లోని డంపింగ్ యార్డు వెంటనే తరలించి, స్థానిక ప్రజలను రక్షించాలని మండల కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన సిపిఐ



కాజిపేట జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) అనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని మడికొండ గ్రామం రాంపూర్ గ్రామం మధ్యలో గల డంపింగ్ యార్డును వలన రాంపూర్ చుట్టుపక్క ప్రాంతాలే కాకుండా మడికొండ టేకులగూడెం ధర్మసాగర్ నుండి కాజీపేట శివారు వరకు డంపింగ్ యార్డును కాలుస్తున్న పొగ ప్రజల ప్రాణాలు అరచే ప్రమాదం ఉందని కంపెనీ యార్డును కాలుస్తున్న పొగ ప్రజల ప్రాణాలు అరచే ప్రమాదం ఉందని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) కాజీపేట మండల సమితి సభ్యులు రాంపూర్ నంబర్ యార్డును సందర్శించి సభ్యులు రాంపూర్ యార్డ్ ను సందర్శించి స్థానిక బాధ్యత ప్రజలతో కలిసి కాజీపేట ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ వల్ల రాంపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం మరియు ఇతర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గతంలో అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ నాయకులు మరియు మున్సిపల్ అధికారులకు వినతులు అందజేయడం జరిగినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదు. సిపిఐ కాజీపేట మండల సమితి ఆధ్వర్యంలో ఈ సమస్యపై అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించినప్పటికి, సంబంధిత అధికారుల నుండి స్పందన రాలేదు. కావున, ఈ సమస్యపై తక్షణం దృష్టి సారించి, నాయకులు మరియు మున్సిపల్ అధికారులకు వినతులు అందజేయడం జరిగినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదు. సిపిఐ కాజీపేట మండల సమితి ఆధ్వర్యంలో ఈ సమస్యపై అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఐనా... సంబంధిత అధికారుల నుండి స్పందన రాలేదు. రాంపూర్ లోని డంపింగ్ యార్న్ను వెంటనే తరలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని మరియు స్థానిక ప్రజల ఆరోగ్యం, జీవన పరిస్థితులను కాపాడాలని, కాజీపేట మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందించడానికి రావడం జరిగింది. ఈ వినతి పత్రం ద్వారా వినయపూర్వకంగా డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే పొగ ద్వారా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరంగా రాసి, వారు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల నుండి వీలైనంత త్వరగా వారిని కాపాడాలని రాతపూర్వకంగా వారిని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రం మీద మండల అధికారులు దృష్టి సారించి పై అధికారులకు తెలియజేసి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల నుండి కాపాడుతారని సిపిఐ కాజీపేట మండలం పార్టీ ఎదురుచూస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునియాల బిక్షపతి, గ్రామశాఖ కార్యదర్శి రీల్ పూర్ణచందర్, మదేల్ల శ్రీనివాస్, కాజీపేట మండలం సహాయక కార్యదర్శి వేల్పుల సారంగపాణీ, రాంపూర్, మడికొండ, కాజీపేట గ్రామాల ప్రజలు, అనారోగ్య బాధితులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన సందెల విజయ్ కుమార్



కాజీపేట జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్ నీ వారి గృహంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చే శుభాకాంక్షలు తెలియజేసి చాలువాతో సన్మానించిన 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాడపాక కిషన్, చింటూ, జావిద్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వి చిల్లర రాజకీయాలు మానుకోవాలి



తరిగొప్పుల. జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య రోజురోజుకీ బి ఆర్ఎస్ పార్టీలో నాకు వస్తున్నా ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారనీ బి ఆర్ఎస్ మండల నాయకులు భూస యాదగిరి మండిపడ్డారు . మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారని దుష్ప్రచారం చేస్తూ ప్రచారమాధ్యమాల్లో పోస్టింగులు పెడుతూ పబ్బం గడుపుతున్నారని ఇలాంటి చిల్లర రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని , రోజురోజుకు బిఆర్ఎస్ కు ఆదరణ చూసి ఓర్వ లేక పోతున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మండలంలో నాయకులు లేరని ఇలాంటివి సృష్టించి మాలో ఐక్యత ను దెబ్బతీయాలని చూస్తున్నారని ఇలాంటివి ఇంకొకసారి చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల నాయకులతో కలిసి పిటిషన్ అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, చిలువేరు లింగం, నేతుల సత్తయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బత్తిని సురేందర్, నేతుల సత్తయ్య, సుంకరి రవి తదితరులు ఉన్నారు

## అక్రమంగా నిల్వచేసిన నల్ల బెల్లం, పటిక స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు.. ఎస్ ఐ మురళీధర్ రాజ్..

కేసముద్రం, జూన్ 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, తౌర్య తండా గ్రామ స్మశాన వాటిక సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 10 క్వింటాళ్ల నల్ల బెల్లం, 50 కిలోల పటికను గురువారం స్వాధీనం చేసుకుని దీనికి బాధ్యులైన ముత్యాలమ్మ తండా కు చెందిన మాలోత్ అశోక్, దుబ్బ తండాకు చెందిన వాంకుడోత్ గణేష్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం




### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి

భీమదేవరపల్లి, జూన్ 12(మేజర్ న్యూస్ సూర్య):భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న అదనపు కలెక్టర్ రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్వో ఆర్ మార్పులు చేర్పులు, వారసత్వ భూములు, సాదా బైనామాలు, ఓఆర్ సీ వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. ముల్కనూర్ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 128 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో తహసిల్దార్ రాజేష్, డిప్యూటీ తహసిల్దార్ సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ విజయ్ భాస్కర్, సిబ్బంది భీమన్ నాయక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడితో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన శృతి




తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని తెలుసుకొని పోలీస్ స్టేషన్ కు చేరుకున్న శృతి

### శృతిని వారి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన శృతి అనే వివాహిత జూన్ 6వ తేదీ ఉదయం మూడు గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు తీసుకొని దర్యాప్తు చేస్తున్న తరుణంలో గురువారం బాధితురాలు శృతి నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి స్థానిక ఎస్సై సృజన్ కుమార్ ను కలిసింది. ఎస్సై బాధితురాలు శృతిని వివరాలు అడగగా మానసిక ఒత్తిడితో తట్టుకోలేక ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లి తనకు తెలిసిన స్నేహితురాలి వద్ద ఉన్నానని, ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్ళిపోయానని అనే విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో మా తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని తెలిసి, పోలీస్ స్టేషన్ కు వచ్చానని తెలిపింది. ఈ విషయమై ఎస్సై వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేసి శృతిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహ్మద్ మసూద్ శృతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని..



పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం, విష్ణుపురం గ్రామంలో (హరిజన కాలనీ) రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనుకు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ లాంటి సదుపాయాలు గ్రామ ప్రజల జీవితాలలో నిత్యావసరంగా మారాయని,హరిజన వాడలలో నివసించే ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు ఈ రకం అభివృద్ధి పనులు ఎంతో కీలకమని,పనులను నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలనే ఆదేశాలు అధికారులకు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ,మండల అధ్యక్షకార్యదర్శులు గిరగాని కుమార స్వామి,బైరు భార్గవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు,మహ్మద్ మదార్,యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్,బాలాగని యాకయ్య, వేణు రావు,గ్రామస్తులు, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం..





## విద్య పైనే ప్రత్యేక దృష్టి పేద విద్యార్థులకు విద్యను అందించడమే నా ప్రధాన లక్ష్యం. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు.

హసన్పర్తి, జూన్ 12, మేజర్ న్యూస్ (సూర్య).విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. ప్రభుత్వ బడులు పున ప్రారంభం సందర్భంగా గురువారం హసన్పర్తి మండల పరిధిలోని జయగిరి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల మౌలిక సదుపాయాల కోసం ప్రహరీ గోడ మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందించారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయునికి సహకరించిన తల్లిదండ్రులను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు వర్ధన్నపేట నియోజకవర్గంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు జరుగుతుందన్నార. ఇక విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని కాబట్టి ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. మన వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను చెడు మార్గంలో గంజాయి చెడు వచనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలని అలాగే వారి విద్యా విధానాన్ని గమనిస్తూ ఉపాధ్యాయులకు వివరణ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక పాఠశాలలో ప్రహరీ గోడ మరుగుదొడ్లు త్వరలోనే నా సిడిఎఫ్ నిధుల నుంచి కేటాయించి పనులు పూర్తిచేసే పాఠశాలను అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, పల్లె దయాకర్, రాజీవ్ గాంధీ, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామంచ దయాకర్, మాజీ ఎంపీటీసీ రేణికుంతల అశోక్, వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి జన్ను రవీందర్, జోరీక పూల, రామంచ దయాకర్ తోకల లక్ష్మారెడ్డి, గొర్రె కిరణ్, జనగని సంతోష్ గౌడ్, ఎంఈఓ రాజిరెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన పాఠశాలలు



భీమదేవరపల్లి, జూన్ 12(మేజర్ న్యూస్ సూర్య):వేసవి సెలవుల అనంతరం మండలంలో గురువారం పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయి. పాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొన్నది. తరగతి గదులను కలర్ రిబ్బెన్స్, బెలూన్లతో అలంకరించి, తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు చాక్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని రంగయ్యపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సునీత రాణి సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అలాగే బడి బాటలో మండల వ్యాప్తంగా నమోదైన విద్యార్థుల ప్రవేశాలను స్వీకరించినట్లు ఎంఈఓ తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసినసమావేశంలో ఎంఈఓ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం, విష్ణుపురం గ్రామంలో (హరిజన కాలనీ) రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనుకు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్ లాంటి సదుపాయాలు గ్రామ ప్రజల జీవితాలలో నిత్యావసరంగా మారాయని,హరిజన వాడలలో నివసించే ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు ఈ రకం అభివృద్ధి పనులు ఎంతో కీలకమని,పనులను నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలనే ఆదేశాలు అధికారులకు ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ,మండల అధ్యక్షకార్యదర్శులు గిరగాని కుమార స్వామి,బైరు భార్గవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు,మహ్మద్ మదార్,యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్,బాలాగని యాకయ్య, వేణు రావు,గ్రామస్తులు, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను కలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య)అమెరికా పర్యటన ను విజయవంతంగా ముగించుకొని తెలంగాణ చేరుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బి ఆర్ యస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామల గురించి వారు చర్చించటం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని హెచ్ఎం నరేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమేశ్వర్ అన్నారు. పాలకుర్తి మండలం ఈరవెన్ను జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతుల నిర్వహణ, ప్రతిభవంతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ గాదరి ప్రమీల, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి, కేదారేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తో భేటీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య): అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లితో పాటు బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఉన్నారు.

### బి ఆర్ యస్ నాయకుని కుటుంబన్ని పరామర్శించిన మండల నాయకులు



పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ముత్తారం గ్రామ %దీ=ా% పార్టీ సీనియర్ నాయకులు బడికే సోమన్న ఇటీవల గుండెపోటుతో మరణించగ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం వారి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.పరామర్శించిన వారిలో పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ముత్తారం గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతకింది ఉపేందర్, సీనియర్ నాయకులు కర్రె రవీందర్,గ్రామ యూత్ అధ్యక్షుడు పొడిశెట్టి సురేష్,మరియు ముత్తారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు యూత్%ం%సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పాఠశాలలు పునఃప్రారంభం

### విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయ బృందం

దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య):వేసవి సెలవుల అనంతరం తెలంగాణలో పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో పాఠశాలను ఉపాధ్యాయ బృందం సిబ్బంది పూలు, బెలూన్లు, మామిడాకులు, కొబ్బరి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించారు. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలికే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పూలు, చాక్లెట్లు అందజేశారు. విద్యార్థులు ఒక్కొక్కరుగా పాఠశాలలోకి ఆనందంగా అడుగు పెట్టారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



# విద్యార్థులకు నగదు అందజేత

పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం బమ్మెర2024బి 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులు అయిన జెడ్పిహెచ్ఎస్ బొమ్మెర గ్రామ విద్యార్థులకు రిటైర్డ్ టీచర్ దారా నాగయ్య నగదు బహుమతులు అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా ప్రథమ బహుమతి జోగు హరిత 5000 రూపాయలు,ద్వితీయ బహుమతి మారేపల్లి వైష్ణవి 3000రూపాయలు, తృతీయ బహుమతిగుర్రం నిఖిల 2000 రూపాయలు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు, వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, యాకూబ్ పాషా, స్వామి, లావణ్య కుమారి, సూర్జహాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడాలి





### పతి కార్యకర్త సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ఆదేశానుసారం దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో గురువారం ఎంపీటీసీ, విలేజ్ కో-ఆర్డినేటర్ల సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు. ఈ సందర్భంగా ఆయన, అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఒక్కక్కరూ ఒక సైనికులు లాగా పనిచేయాలని, మన ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు,ఉచిత బస్,రుణమాఫీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ బండ,యువవికాసం తదితర మహత్తర పథకాలను,ప్రజలకు వివరించాలని,ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరమని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని,రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని గ్రామాల సర్పంచులను, ఎంపీటీసీలను గెలిపించుకోవడానికి ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్,విలేజ్ ఇన్చార్జి, గ్రామ పార్టీ అధ్యక్షులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్ అందె యాకయ్య, బిల్ల సుధీర్ రెడ్డి,పానుగంటి డా.సోమేశ్వరరావు,మండల మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,మండల అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమికి రక్షణ కల్పించాలి



**-కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి!**

**-డివిఎంసి మెంబర్,డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్!**

**-దళిత సంఘాల ఆధ్వర్యంలో కబ్జా భూమి పరిశీలన నిజనిర్ధారణ!**

ఆత్మకూరు జూన్ 12, మేజర్ న్యూస్ (సూర్య):దళితుల భూములకు రక్షణ కల్పించి కాపాడాలని, భూకబ్జాదాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ(డివిఎంసి)హనుమకొండ జిల్లా సభ్యుడు దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని హౌజు బుజుర్గ్ లో కబ్జాకు గురైన దళితుల భూములను పరిశీలించి నిజ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో సర్వేనెంబర్ 140 లో అప్పటి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద దళిత కుటుంబాలకు 18 ఎకరాలు పంపిణీ చేశారని ఈ భూమి నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని ఉండడంతో కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి దళితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ,విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపకుడు పెండెల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు అర్షం సుధాకర్ మాదిగ,ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సలీం పాషా,బాధిత దళితులు మంగళ పెల్లి నవీన్,పెండెల సారయ్య,కొడారి బిక్షపతి,జన్ను కుమార్,మామిడి జంపయ్య,దామెర సాంబయ్య, దుప్పటి మొగిలి,జన్ను చిన్న కుమారస్వామి,కొడారి మొగిలి,మంగళ పెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాధాకృష్ణ



హనుమకొండ, జూన్ 12, మేజర్ న్యూస్ సూర్య,తెలంగాణ ఎరుకల ప్రజా సమితి హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పులిచేరు రాధ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన పులిచేరు రాధకృష్ణ మాట్లాడుతూ ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి ,ఎరుకల మహిళా సమితి బలోపేతం కోసం ఎరుకల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఎరుకల ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అలాగే తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, సంపత్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతింటి కల నెరవేరుతుంది



ఆత్మకూరు జూన్ 12 ,మేజర్ న్యూస్ (సూర్య): గురువారం రోజున మన ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మెరకు ఆత్మకూర్ మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమం, ఆత్మకూర్ గ్రామంలో నీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెల్మకంటి సునీత - అరవింద్ నూతన ఇండ్ల నిర్మాణ పనుల కార్యక్రమంలోపాల్గొని కొబ్బరి కాయ కొట్టి ఇందిరమ్మ ఇళ్లకు నూతన నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జయపాల్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి ,ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ తనుగుల జంపయ్య నాయకులు నాగెల్లి కిరణ్ ,బరుపట్ల రాజు ,పాపని శ్రీను, సంగె మహేందర్ ,జన్నారపు కరుణాకర్ ,వడ్డేపల్లి వేణు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయ్యోధ్య .నాయకులు పాల్గొన్నారు,

## జాతీయ జల పురస్కారం పనులు కేంద్ర బృందం పరిశీలన



పాలకుర్తి జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం రాఘవపురం గ్రామం లో జాతీయ జల పురస్కారం పనులు పరిశీలన కొరకు కేంద్ర బృందం సభ్యులు శ్రీ పి యాదయ్య శాస్త్ర వేత్త కేంద్ర భూ గర్భజల బోర్డు. మరియు శ్రీ చైతన్య ఇంజనీర్ కేంద్ర జల మండలి, రాఘవపురం గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మరియు వాటర్ షెడ్ పథకం పనులు చెక్ డామ్ లు, ఇంకుడు గుంతలు, ఫారం పాండ్ లు, చెరువు పూడిక తీత పనులు, మొక్కల పెంపకం, నర్సరీ పనులను పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది. అనంతరం గ్రామం లో గల సమభావన సంఘం సభ్యులు, మరియు గ్రామస్తులతో పై పనుల యొక్క ప్రయోజనాల గురించి చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని వసంత, ఎంపిడిఓ రాములు, ఎంపీ వో రవీందర్, ఏపి వో మంజుల, ఏ పి ఎం నరేందర్, ఈ సి వెంకటేష్ పంచాయితీ కార్యదర్శి ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్ లు రజిని శ్రీనివాస్ కుమార్ ఇంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

## 35 సార్ల రక్తదానం చేసిన కానిస్టేబుల్ గుండాబత్తిని జయరాజు





కాజీపేట జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కుండాబత్తిని జయరాజ్ (56) 1969 వ సంవత్సరంలో జన్మించాడు. చిన్ననాటి నుండే సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని జయరాజు 1989వ సంవత్సరంలో పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యారు. ఇతను కానిస్టేబుల్ గా ట్రైనింగ్ చేస్తున్న సమయంలో రక్త పరీక్షలు నిర్వహించిన సమయంలో ఓ నెగటివ్ గ్రూప్ అని గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో ఈ గ్రూప్ రక్తం అవసరం అవుతుందని 1989వ సంవత్సరంలో ఆర్ట్స్ కాలేజీల్లో రాజీవ్ గాంధీ బహిరంగ సభలో బందోబస్తుగా నన్ను వేయడం జరిగింది. ఆనాటి నుండి ఓ నెగిటివ్ రక్తాన్ని నలుగురికి ఉపయోగపడుతుందని, రక్తదానాలు చేయాలని మనసులో బలంగా నాటుకు పోయింది. ఉద్యోగరీత్యా అది సాధ్యపడలేదు. కానీ, పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటిసారిగా రక్తదానం చేయడం మొదలుపెట్టాను. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తికి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరగగా అతనిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. అతడిని పరీక్షిస్తున్న వైద్యుడు అతడికి రక్తం అవసరం అని నాతో చెప్పగా నేను వెంటనే స్పందించి అతడికి నేను రక్తాన్ని ఇవ్వడం జరిగింది. ఆనాడు అతడికి చికిత్స చేస్తున్న వైద్యుడు నా కాంటాక్ట్ నెంబర్ తీసుకుని దాదాపుగా చాలాసార్లు రక్తం అవసరమని నాకు ఫోన్ చేసిన వెంటనే నేను స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది. పోలీస్ శాఖలో పని చేస్తూ అత్యవసర చికిత్స నిమిత్తం రక్తం అవసరమైన వారికి 35 సార్లు రక్తదానం చేసిన జయరాజ్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ చాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అంతేకాదు ప్రతినెల ఒక నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం కిరాణా సామాన్ అందించడం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెద్ద బాలశిక్ష, స్కూల్ పాడ్స్, జామెంట్రీ, పెన్నులు అందివ్వడం, సామాజిక సేవలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకోవడం, సైక్లింగ్ లో 16 వేల కిలోమీటర్లకు పైగా సైకిల్ చేయడంలో అవార్డులు అందుకోవడం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ పాఠాలు చెప్పడం, యువతకు పర్యావరణం పైన, సామాజిక సేవల పైన, సైకిల్ తొక్కడం వల్ల కలిగే ఆరోగ్యం పైన, రక్తదానం చేయడం వలన మనకు కలిగే ఉపయోగాలు ఇతరులకు కలిగే ప్రాణ సేవల గురించి మోటివేషన్ చేసి వెయ్యి మందికి పైగా రక్తాన్ని దానం చేయించడం జరిగింది. జూన్ 14వ తేదీన ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అను రక్తదానం చేస్తూ ఇతరుల వల్ల రక్త దానాలు చేయించడం జరుగుతున్నది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ప్రపంచ దాతలు దినోత్సవం సందర్భంగా తనతో పాటు 1000 మందికి పైగా రక్తదానం చేసే ప్రయత్నం చేస్తానని గుండాబత్తిన జయరాజ్ అన్నారు.